# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

సోమవారం, జూలై 8, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

**1:50 నిష్పత్తిలో ప్రధాన పరీక్షకు 31,382 మంది ఎంపిక**

హైదరాబాద్: రాష్ట్రంలో 563 గ్రూప్-1 సర్వీసుల పోస్టులకు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను టీజీపీఎస్సీ ప్రకటించింది. ప్రధాన పరీక్షకు 31,382 మంది అభ్యర్థులను ఎంపిక చేసింది. ప్రిలిమినరీ పరీక్ష తుది 'కీ'ని అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరిచినట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. ప్రధాన పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకు జరుగుతాయని, హాల్‌టికెట్లు పరీక్ష తేదీకి వారం రోజుల ముందు వెబ్‌సైట్లో పొందుపరుస్తామని తెలిపింది. గ్రూప్-1 తుది 'కీ'లో మాస్టర్ ప్రశ్నపత్రంలో 56, 59 ప్రశ్నలను తొలగించింది. అలాగే 115వ ప్రశ్నకు ప్రాథమిక కీలో సమాధానం 2గా ఉంటే.. తుది 'కీ'లో ఒకటిగా మార్చింది. గ్రూప్-1 పోస్టులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో టీజీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు 4,03,667 మంది దరఖాస్తు చేయగా.. జూన్ 9న నిర్వహించిన రాతపరీక్షకు 3,02,172 మంది



- మిగతా 2వ పేజీలో



# పూరీ రథయాత్రలో అపశ్రుతి.. ఒకరి మృతి



పూరీ: ఒడిశాలోని పూరీలో విశ్వప్రసిద్ధ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. రథం లాగుతుండగా తోపులాట జరగడంతో ఓ భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. దాదాపు 300 మందికిపైగా స్వల్పగాయలైనట్లు సమాచారం. గాయాలపాలైన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహరా (బంగారు చీపురుతో రథాల ముందు ఊడ్చడం) పూర్తి చేశారు. సాయంత్రం 4 గంటలకు రథాలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టారు. అనంతరం బలభద్రుని తాళధ్వజ రథం ముందుకు కదిలింది. ఆ తర్వాత కొద్ది సేపటికే భక్తుల మధ్య తోపులాట జరిగింది.



## సర్వమత స్వేచ్ఛ, భావజాల వ్యాప్తికి ప్రభుత్వం సహకరిస్తుంది

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్- న్యూస్‌టుడే, రాంనగర్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరిదని, మతసామరస్యాన్ని కాపాడడంతోపాటు సర్వమతాలకు స్వేచ్ఛ, వారి భావజాలాన్ని వివరించుకునేందుకు అవకాశం కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా ఇస్కాన్ దేవాలయం(అబిడ్స్) ఆధ్వర్యంలో చేపట్టిన జగన్నాథ రథయాత్రను ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆయన ప్రారంభించారు. జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు చీపురుతోనూ రథం ముందు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సుభిక్షం కోసం చేపట్టే ఈ యాత్రలో పాల్గొనడం ద్వారా మంచి అనుభూతి కలిగిందన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా, సస్యశ్యామలంగా, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఇస్కాన్ సంస్థ చేసే ప్రార్థనలు ఫలిస్తాయని బలంగా విశ్వసిస్తున్నానని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా అందరూ సమానమే, మానవసేవే మాధవసేవ అనే సందేశాలు విస్తరింపజేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రస్తుత సమాజంలో హింస, మత్తుపదార్థాల వాడకం పెరుగుతున్న క్రమంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మార్పు వస్తుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత రథయాత్ర అక్కడి నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి బయలుదేరింది. కార్యక్రమంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ యాదవ్, ఇస్కాన్ దేవాలయం అధ్యక్షులు వేదాంత చైతన్యరాజ్, సీతారాందాస్, రాధేశ్యామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్ 16 ఎంపీ సీట్లు గెలిచి ప్రధాని కావాలని కలలు కన్నారు

### జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్: భాజపాకు పార్లమెంటులో కేసీఆర్ అనేక అంశాల్లో మద్దతు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ప్రతి సందర్భంలో రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలోని 16 ఎంపీ సీట్లు గెలిచి కేసీఆర్ ప్రధాని అవ్వాలని కలలు కన్నారు. ఆయనే మంచిగా పరిపాలిస్తే కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు అధికారం ఇచ్చారు? ప్రజలు ఎక్కడైనా తప్పు చేస్తారా? ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేశారా? దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ సీఎం అయ్యారు. రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత భారాస నేతలకు ఉందా? విలువలు, నిజాయతీ లేని పార్టీ భారాస. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ చాలా నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోయింది" అని జూపల్లి కృష్ణారావు అన్నారు.

# 6 సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించిన సీఎం రేవంత్‌రెడ్డి



అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా వేగంగా ఆయకట్టుకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. రూ.241 కోట్లు ఖర్చు చేయడం ద్వారా 48వేల ఎకరాలకు వేగంగా సాగునీరు అందించే ఆరు ప్రాజెక్టులపై ఆయన దృష్టిసారించారు. తక్కువ ఖర్చుతో అసంపూర్తిగా ఉన్నవి పూర్తి చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి పరీవాహకాల్లో అర్ధాంతరంగా పనులు నిలిచిపోయిన ప్రాజెక్టుల వివరాలను నీటిపారుదల శాఖ ఇంజినీర్ల నుంచి తెప్పించుకుని సీఎం పరిశీలించారు. రైతులకు సాగునీరు అందించాలంటే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఇటీవల పలు దఫాలుగా ఆరు ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న వాటిని చేపడితే రైతులకు మేలు జరుగుతుందని.. అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గోదావరి పరీవాహకంలోని నీల్వాయి ప్రాజెక్టు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. నీల్వాయి ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి ఎత్తిపోతల పథకం కింద నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశతో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది. వీటికి సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందని నీటిపారుదల శాఖ అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది. వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం ఈ ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని, అప్పటికల్లా ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

**ఫార్మాస్యూటికల్ సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



మాదాపూర్: ఫార్మా విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశాన్ని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్తానని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోనే ఏర్పాటుచేసేలా తనవంతు కృషి చేస్తానన్నారు. హైదరాబాద్.. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ సదస్సు ఆదివారం ముగిసింది. కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. "దేశ ఎగుమతుల్లో 5 శాతం కన్నా ఎక్కువ వాటా ఫార్మా రంగానిదే. గతేడాది భారత్ రూ.1.83 లక్షల కోట్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను ఎగుమతి చేసింది. ఇందులో 35 శాతం ఒక్క అమెరికాకే ఎగుమతి చేశాం. కరోనా సమయంలో భారత్ యుద్ధప్రాతిపదికన టీకా తయారుచేసి ప్రపంచానికి అందజేసింది. దాదాపు 75 మిలియన్ డోసులను 94 దేశాలకు అందజేయడంతో మనదేశం విశ్వబంధుగా కీర్తి గడించింది.

**5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా..**

త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో మనదేశం ముందుకు సాగుతోంది. 2027 నాటికి

- మిగతా 2వ పేజీలో



# ఏపీ, తెలంగాణ నాకు రెండు కళ్లు

### సీఎం చంద్రబాబు

హైదరాబాద్: ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణ గడ్డపై తెదేపాకు పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదు. పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదు. తెలుగుజాతి ఉన్నంతవరకు తెదేపా జెండా రెపరెపలాడుతుంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చాం. నన్ను జైల్లో పెట్టినపుడు తెదేపా శ్రేణులు చూపించిన చొరవ మరువలేను. ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డా.

నాలెడ్జి ఎకానమీకి తెదేపా హయాంలో నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, భారాస అభివృద్ధిని

- మిగతా 2వ పేజీలో

# గోల్కొండలో ఆషాఢం బోనాల సందడి



హైదరాబాద్: గోల్కొండలోని జగదాంబికా అమ్మవారి ఆలయం వద్ద బోనాల సందడి నెలకొంది. మహిళలు పెద్దఎత్తున బోనాలతో అక్కడికి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. డప్పు చప్పుళ్లు, తీన్మార్ దరువులతో ఆ ప్రాంతమంతా మార్మోగుతోంది. పోతరాజుల వీరంగాలు, శివసత్తుల ఆటలతో జాతర శోభ సంతరించుకుంది. దశాబ్ది బోనాల వేడుకల పేరుతో ఈ సారి ప్రభుత్వం బోనాలను మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రూ.20 కోట్ల నిధులను కేటాయించింది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి నేటి నుంచి ఆషాఢమాసం మొత్తం గురు, ఆదివారాల్లో బోనాలను నిర్వహించనున్నారు. అమ్మవారికి మొత్తం 9 వారాలు... 9 పూజలు ప్రత్యేకంగా చేస్తారు.

తొలిపూజ కావడంతో ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు లంగర్ హౌస్ నుంచి ఊరేగింపుగా వెళ్లి... చోటాబజార్‌లోని పూజారి ఇంట్లో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
సోమవారం, 8 జూలై 2024



## ఏపీ, తెలంగాణ నాకు రెండు కళ్లు

- మొదటిపేజీ తరువాయి


కొనసాగించాయి. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నాను. దాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ఆయనకు మరోసారి కృతజ్ఞతలు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరముంది. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. ఏపీ, తెలంగాణ అభివృద్ధే తెదేపా ధ్యేయం. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ. ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాం. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చింది. విభజన కంటే వైకాపా పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ.

యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయి. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలివచ్చారు. రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్‌ఆర్‌ఐలు వచ్చారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చింది. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదు. రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తా" అని చంద్రబాబు తెలిపారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

- మొదటిపేజీ తరువాయి

హాజరయ్యారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రాథమిక 'కీ'ని జూన్ 12న ప్రకటించిన కమిషన్.. జూన్ 13 నుంచి 17 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. జూన్ 24న అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాల ఇమేజింగ్ కాపీలను వెబ్‌సైట్లో పొందుపరిచింది. ప్రధాన పరీక్షకు మల్టీజోన్ వారీగా పోస్టుల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీసు నిబంధనలు - 1996 ప్రకారం సంబంధిత కేటగిరీల అభ్యర్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఆ మేరకు ఆయా కేటగిరీల నుంచి తదుపరి అభ్యర్థులను ఎంపిక చేసింది. క్రీడాకారుల కోటా కింద తదుపరి అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. గ్రూప్-1 తుది ఫలితాలు ప్రకటించిన తరువాత.. ప్రిలిమినరీ పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కులు, కటాఫ్ మార్కులను కమిషన్ వెబ్‌సైట్లో పొందుపరుస్తామని పేర్కొంది.



## డీఎస్ సేవలు మరువలేనివి

**గచ్చిబౌలిలో సంస్మరణ కార్యక్రమం**

**వివిధ పార్టీల నేతల నివాళి**

హైదరాబాద్: పీసీసీ మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ (డీఎస్) చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ధర్మపురి శ్రీనివాస్ వివాదరహితుడు, స్నేహశీలి అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. డీఎస్ సంస్మరణ సభను ఆదివారం గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్‌లో ఆయన కుటుంబసభ్యులు, ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఏపీ మంత్రి సత్యకుమార్, ఎంపీలు విజయేంద్రప్రసాద్, ఈటల రాజేందర్, డీకే అరుణ, డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, వివేక్, కౌశిక్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మాజీ ఎంపీలు హర్షకుమార్, వీహెచ్, సీతారాం నాయక్, రంజిత్‌రెడ్డి, కేవీపీ, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణ తదితరులు విచ్చేసి డీఎస్‌కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా డీఎస్‌కు పరిచయాలున్నాయని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కీలక భూమిక పోషించారని పేర్కొన్నారు. ఏదైనా తప్పు చేసినా ధైర్యంగా ఒప్పుకొనే వారని.. నేటి తరం రాజకీయ నాయకులు డీఎస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు అన్నారు.



## గోల్కొండలో ఆషాఢం బోనాల సందడి

- మొదటిపేజీ తరువాయి

బంజారా దర్వాజ వైపు నుంచి నజర్ బోనంతో అమ్మవారి ఊరేగింపు గోల్కొండ కోటకు చేరుకుంటుంది. ఆలయంలో అమ్మవారి ఘటాలను ఉంచిన తరువాత భక్తులు బోనాలు ఎక్కిస్తారు. నేటి నుంచి ఆగస్టు 4 వరకు గోల్కొండలో బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి. అనంతరం ఈ నెల 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి.. 28, 29 తేదీల్లో లాల్ దర్వాజా బోనాలు జరగనున్నాయి.





## ఫార్మా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి



- మొదటిపేజీ తరువాయి

భారత్‌ను ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపాలనే సంకల్పంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. ఆయన నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం అవినీతిరహిత పాలన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో గ్యారంటీ ఇస్తుంది. కాలం చెల్లిన 1562 చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు రూ.15 వేల కోట్లు కేటాయించింది. రాబోయే బల్క్‌డ్రగ్ పార్కులో కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌ను పెంచడానికి కేంద్రం ఆర్థిక సహకారం అందిస్తుంది. భారతీయ ఫార్మా రంగం అంతర్జాతీయ ప్రమాణాలను అందుకునేలా ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ అసిస్టెన్స్ స్కీం దోహదపడుతుంది.

### ఆరోగ్యరంగ మెరుగుకు కృషి

దేశంలో ఆరోగ్యరంగాన్ని మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోంది. 2014లో 388 వైద్య కళాశాలలుంటే ఇప్పుడు వాటిసంఖ్య 706కు పెంచాం. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 12 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల వరకు వైద్య బీమా కల్పిస్తున్నాం. ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాల వల్ల ప్రజలకు 50-90 శాతం తక్కువ ధరకే మందులు అందిస్తున్నాం" అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఐపీసీఏ అధ్యక్షుడు బి.పార్థసారథిరెడ్డి, ప్రధాన కార్యదర్శి టీవీనారాయణ, సదస్సు నిర్వహణ కమిటీ కార్యదర్శి ఎ.రామ్‌కిషన్, ఛైర్మన్ జేఏఎస్ గిరి, సంయుక్త కార్యదర్శి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఇన్‌ఛార్జి గవర్నర్‌తో కిషన్‌రెడ్డి భేటీ

హైదరాబాద్: రాజ్‌భవన్‌లో రాష్ట్ర ఇన్‌ఛార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. పలు అంశాలపై చర్చించారు.

## రైతు కుటుంబానికి ప్రభుత్వ అండ

**ఆత్మహత్య ఘటనపై నిష్పాక్షిక విచారణ: భట్టి విక్రమార్క**



చింతకాని: రైతు ఆత్మహత్య బాధాకరమని, ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇటీవల బలవన్మరణానికి పాల్పడ్డ ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరుకు చెందిన రైతు ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన ఆదివారం పరామర్శించారు. మధిర నియోజకవర్గ ప్రజలంతా తనవాళ్లే అని, రాజకీయాలకు స్థానం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భట్టి బాధిత రైతు కుటుంబికులతో మాట్లాడారు. మృతి చెందిన రైతు ప్రభాకర్ పిల్లల చదువు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. వారిని చదివిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేటట్లు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవటమే కాకుండా, రైతు ప్రభాకర్ భూమికి సంబంధించి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. గ్రామంలో మత్స్య సహకార సంఘం, నీటిపారుదలశాఖ, రెవెన్యూశాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. అనంతరం వివాదాస్పద చెరువు ప్రాంతాన్ని భట్టి పరిశీలించారు. జడ్పీటీసీ మాజీ సభ్యురాలు కూరపాటి తిరీష ఇంటికి మంత్రి వెళ్లారు. ఈ కేసులో తన భర్త కూరపాటి కిశోర్‌ను కావాలని కొందరు ఇరికించారని ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

## కన్వీనర్ కోటా బీటెక్ సీట్లు 70,307

**గత ఏడాది తొలి విడత కంటే 6 వేలకు పైగా తక్కువ**

**బ్రాంచి కన్వర్షన్‌కు అనుమతి ఇవ్వకపోవడమే కారణం**

**నేటి నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ**

హైదరాబాద్: రాష్ట్రంలో తొలి విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో ఈసారి బీటెక్ సీట్లు తగ్గాయి. వెబ్ ఆప్షన్లు సోమవారం ప్రారంభం కానుండగా కన్వీనర్ కోటా సీట్లు 70,307 మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి. ఈసారి ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు 173 ఉండగా... వాటిల్లో మొత్తం సీట్లు 98,296. ప్రైవేట్ కళాశాలల్లోని సీట్లలో 70 శాతాన్ని కన్వీనర్ కోటా కింద కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. ఆ ప్రకారం ఈసారి 70,307 సీట్లకు విద్యార్థులు ఐచ్ఛికాలు ఇచ్చుకోవచ్చు. గత సంవత్సరం(2023-24) తొలి విడత కౌన్సెలింగ్‌లో 173 కళాశాలల్లో 1,07,039 సీట్లు ఉండగా...కన్వీనర్ కోటా కింద 76,359 సీట్లు అందుబాటులో ఉన్నాయి. చివరి విడత పూర్తయిన తర్వాత ప్రత్యేక విడత నాటికి సీట్లు పెరిగాయి. ఆ ప్రకారం మొత్తం సీట్లు 1,16,720 అవగా...అందులో కన్వీనర్ సీట్లు 85,671. అంటే నిరుడు కంటే ఈసారి సీట్లు తగ్గాయని



స్పష్టమవుతోంది. కాకపోతే రెండు, మూడు విడతల కౌన్సెలింగ్ నాటికి మళ్లీ సీట్లు చాలా వరకు పెరిగే అవకాశం ఉంది.

### ఎందుకు తగ్గాయంటే?

ఈసారి డిమాండ్ లేని కోర్సులను మూసివేసుకొని వాటి స్థానంలో సీఎస్ఈ, సంబంధిత బ్రాంచీల్లో సీట్లను పెంచుకునేందుకు ఆయా కళాశాలలు ఏఐసీటీఈ నుంచి అనుమతి పొందాయి. ఆ ప్రకారం దాదాపు 8 వేల వరకు ఉండొచ్చని సమాచారం. పలు కళాశాలలు సీఎస్ఈ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ), సైబర్ సెక్యూరిటీ లాంటి వాటిని కూడా మూసివేసి సీఎస్ఈకి దరఖాస్తు చేసుకొని(కన్వర్షన్) అనుమతి తెచ్చుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా వాటికి అనుమతి ఇవ్వలేదు. విద్యాశాఖ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నందున ఆయన అనుమతి ఇస్తే తప్ప వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చరు. రెండో విడత నాటికైనా అనుమతి రావొచ్చని భావిస్తున్నారు. మరో వైపు ఏఐసీటీఈ నిబంధనల మేరకు ఆయా కళాశాలలు పెద్ద సంఖ్యలో అదనపు సీట్లకు అనుమతి పొందాయి. అవి దాదాపు 20,500 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. వాటికి సర్కారు అనుమతి ఇస్తుందా? లేదా? అన్నది వేచిచూడాలి.

### కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సికింద్రాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలోని ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవలే నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆమె ఆదివారం సైతం దాదాపు రెండు గంటలపాటు ఉండి కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆమె వెంట క్యాంపు అధికారి బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఏబిసిడి వర్గీకరనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పోరాటం

## కుత్బుల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జూలై 7) : మాదిగలకు జనాభా ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు ముక్కెర్ల లాలయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు అన్నారు. ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి నగర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడే సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం మాదిగలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఇతర అవకాశాలను భారత రాజ్యాంగం కేటాయించిన రిజర్వేషన్ల ప్రాధిపదికన అందించాలని సంకల్పంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న పోరాటం న్యాయపరమైందన్నారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో వికలాంగులు వృద్ధులు పొందుతున్న పెన్షన్లతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. అధికార ప్రభుత్వాలు తమ ఉనికిని చాటుకునేందుకు మాదిగలను కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుందే తప్ప వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలను ఇతర అవకాశాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి 12% రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన మాటకు కట్టుబడిగా ఉండేలా వచ్చే పార్లమెంటు సమావేశాలు ఏబిసిడి వర్గీకరణ ఆమోదించి అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు సాగాలని, మాదిగల ఆత్మగౌరవాని, ఆత్మస్థైర్యాన్ని పరీక్షించరాదని హితవు పలికారు. గత ప్రభుత్వాలు మాదిగల ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కాయాని ఇదే కనుక పునరావృతమైతే మాదిగల తిరుగుబాటు కొత్తేమీ కాదని హెచ్చరించారు. ఏబిసిడి వర్గీకరనే అంతిమ లక్ష్యంగా సాగుతున్న ఉద్యమంలో మాదిగలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా మేడ్చల్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున్ ఎం.శ్రీను, బీ ఆర్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివా రెడ్డి, కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు జలగం చంద్రయ్య, కార్యకర్తలు భారతి, లక్ష్మి, జహంగీర్, ఉప్పలయ్య, ఏం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం

### - ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జూలై 7) : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం డివిజన్ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొని ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్లో మౌలిక వసతులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు వ్యయ ప్రణాళికలను అధికారుల రూపొందించారని త్వరలోనే పనులకు శ్రీకారం చుడతామన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ నేచర్ స్పెస్ వెంచర్ వాసులు నేటి ఈనాడు ఎడిటర్ కళ్యాణ్ రాజు,అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, పవన్, మూర్తి, తిరుపతి గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, భాస్కర్, యోగేందర్, రవి తేజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల అదుపులో పోలీసులే కాదు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

### - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జూలై 7) : 128 - చింతల్ డివిజన్ రంగా నగర్ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణే కాకుండా నేరాల దర్యాప్తును వేగవంతం చేయడంలో పోలీసులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. నేరాల అదుపులో పోలీసులే కాదు... ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, ఎస్సైలు సతీష్ రెడ్డి, నాయుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సూద్ అలీ, కర్నెకంటి మల్లేష్, డేగా కృష్ణమూర్తి, శ్రీశైలం, బండారు వరప్రసాద్ ( ప్రెసిడెంట్) జన్ను లక్ష్మణరావు ( జనరల్ సెక్రటరీ), కాట సతీష్ రాంప్రసాద్, సత్యనారాయణ, సురేందర్, రామకృష్ణ, ఎల్లప్ప, ఆనంద్, సరోజ, అముల సతీష్, పద్మ, లక్ష్మి నర్సయ్య, కుమార్, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ బస్తీ కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, జులై 7(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నవోదయ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో పార్కులు మరియు మౌళిక వసతుల అభివృద్ధిపై ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని, తమ దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరో సారి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివ రావు, సురేష్, భారత్, జయద, వినయ్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లిబీ జులై 7(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ వార్డు కార్యాలయం నందు క్లోవా ఈఎన్టీ వాస్కులర్ హాస్పిటల్ డా: సౌజన్య మరియు డా: మహేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈఎన్టీ ఉచిత వైద్య శిబిరంలో ఆదివారం స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాల్గొని వారిని అభినందించారు. కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మూసాపేట్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉచిత ఈఎన్టీ శిబిరం ఏర్పాటు చేయాలని వారిని కోరిన వెంటనే వారు ఒప్పుకోవడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, డాకయ్య, తూము శైలేష్ కుమార్, మనోహర్, ఎర్ర స్వామి, ఎం. ఐలయ్య, రవి గౌడ్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# వేణు డ్యాన్స్ అకాడమీలో చిన్నారుల ప్రతిభ అద్భుతం

### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని పద్మావతి గార్డెన్స్ లో శనివారం రోజు సాయంత్రం వేణు డ్యాన్స్ అకాడమీ చే నిర్వహించిన డ్యాన్స్ ప్రోగ్రాం లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కి చిన్నారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత పిల్లలు డ్యాన్స్ లు చేశారు.వారు చేసిన డ్యాన్స్ లను బీర్ల ఐలయ్య వీక్షించారు. ఆ చిన్నారుల ప్రతిభ ను చూస్తూ వారి తల్లిదండ్రులు కళ్ళలో వస్తున్న ఆనందం ఒక ఐఏఎస్,ఐపిఎస్ లను సాధించినట్లుగా ఉందన్నారు. చిన్నారుల డ్యాన్సులు చాలా సంతోషాన్నిచ్చాయన్నారు.డ్యాన్స్ మాస్టర్ వేణు మరియు వారి డ్యాన్సర్స్ అందరికీ నా తరఫున ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.






# అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం

### మౌలిక సదుపాయల కల్పనకు పెద్దపీట

### నియోజకవర్గం అభివృద్ధికి కృషి

### శ్రీ సాయి నగర్ కమ్యూనిటి హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, జులై 07 మేడిపల్లి : మౌలిక సదుపాయల కల్పన,అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ యందు నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్బంగా మాజీ మంత్రి మాట్లాడుతూ....బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచిగా నిలించిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్,ఫ్లై ఓవర్లు, ఐటి, ఫార్మ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. మిషన్ భగీరథ ద్వారా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గడపకు మంచి నీరు అందించిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బాలరాజు, వెంకన్న,శ్రీనివాస్, కిరణ్, మల్లం వెంకటేష్ గౌడ్,సాయి నగర్ అస్సోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## డి.శ్రీనివాస్‌కు నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్

ఎల్ బి నగర్ జూలై 7 (వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ సంతాప సభ ఆదివారం గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ లో జరిగింది. టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరై.. డి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డి శ్రీనివాస్ కుమారుడు, ఎంపీ ధర్మపురి అరవింద్ ని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, తుళ్ల వీరేందర్ గౌడ్, జి .రాములు, విక్రమ్ గౌడ్ , తదితరులు ఎదురుపడగా వారిని మధుయాష్కి గౌడ్ పలకరించి మాట్లాడారు.



## భూదేవి హిల్స్‌లో పరికి చెరువు, స్మశాన వాటికలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జూలై 7) : జగద్గిరిగుట్ట, భూదేవి హిల్స్ లో బాలకృష్ణ అనే భూకబ్జా దారుడు పరికి చెరువు FTLని ఆక్రమించి,స్మశాన వాటికలను ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నాడనని స్థానికులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆదివారం స్థానికులతో కలిసి పరికి చెరువును మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ సందర్శించి, ఆక్రమణలను పరిశీలించారు. సుమారు 500 కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, స్మశాన వాటికలో ప్రయివేటుగా రోడ్లు వేసి, ప్లాట్లుగా చేసి లక్షల రూపాయలకి అమాయక ప్రజలకు అమ్ముతున్నారని స్థానికులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వివరించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూముల రక్షణకు కృషి చేయాలని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తానని, చెరువులను కాపాడతానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఆర్ఐ రజనీకాంత్, సీనియర్ నాయకులు రషీద్, మోతె శ్రీనివాస్ యాదవ్, గణేష్, ఓరుగంటి నరేష్ గౌడ్, గుమస్తా మధుసూదన్, నరేందర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి వీసీల నియామకంలో ప్రభుత్వ జాప్యం సరికాదు

### తక్షణమే పూర్తిస్థాయి విసిలను నియమించాలి: ఏఐఎస్ఎఫ్

సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల పూర్తిస్థాయి వైస్ ఛాన్సలర్ల ( వీసీ) నియామకం చేపట్టడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం కారణంగా యూనివర్సిటీ లల్లో విద్యా ప్రమాణాలు తగ్గనున్నాయని, ఇంచార్జ్ వీసీలతో యూనివర్సిటీలలో సమస్యలు పరిష్కారం కావనీ, పూర్తి స్థాయి వీసీ లతోనే యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు పెరుగుతాయనీ, తక్షణమే పూర్తిస్థాయి బీసీలను నియమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులకు మే 21 న రాష్ట్రంలోని యూనివర్సిటీలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఇంచార్జ్ వీసీ లుగా నియమించిందని, రెండు నెలల క్రితమే యూనివర్సిటీ వీసీ పోస్టుల గూర్చి దరఖాస్తులు స్వీకరించి, కేవలం 15 రోజులు మాత్రమే ఇంచార్జి వీసీ లు అని ఆలోపు సెర్చ్ కమిటీ ల సమావేశాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విసీలను నియమిస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటి వరకు అనేక యూనివర్సిటీలల్లో సెర్చ్ కమిటీ సమావేశాలు ఏర్పరచకున్నా, ఎందుకు ప్రభుత్వం సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించేలా, వీసీ ల నియామకాలు జరిగేలా దృషి సాధించడం లేదని వారు ప్రశ్నించారు, ఐఏఎస్ ఇంచార్జ్ వీసీలకు శాఖా పరమైన పూర్తి బాధ్యతలు ఉన్న నేపథ్యంలో వారిని ఎక్కువ కాలం ఇన్చార్జ్ వీసీలుగా ఉంచవద్దని, వారిని విద్యార్థులు కలిసి సమస్యలు విన్నవించుకోలేరని, యూనివర్సిటీ లో వారు నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని, ఇంచార్జ్ వీసీల వల్ల యూనివర్సిటీలో విద్యా ప్రమాణలు పెరుగవని, విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో యూనివర్సిటీ లకు పూర్తిస్థాయి వీసీ లు ఉండాలని, అన్ని సెర్చ్ కమిటీలు సమావేశం నిర్వహించి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలకు త్వరితగతిన పూర్తి స్థాయి వీసీ లను నియమించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీ ల బలోపేతానికి కృషి చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.



## సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్‌కు ఓయూ లోని 6 నంబర్ క్యాంప్ వాసుల వినతి

సికింద్రాబాద్, జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సంవత్సరాలుగా నివాసముంటున్న ఆరవ నెంబర్ క్యాంపు వాసులు తమ క్యాంపు లోని సమస్యలను పరిష్కరించాలని ఆదివారం రోజు తార్నాక డివిజన్ లో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి తమ ప్రాంతంలోని విద్యుత్, పారిశుద్ధ, డ్రైనేజీ సమస్యల్ని పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరలో వారి ప్రాంతాన్ని జీహెచ్ఎంసి మరియు సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ మేయర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఏబీవీపీ విద్యానగర్ శాఖ

సికింద్రాబాద్ జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని జులై 9 న విద్యానగర్, విజ్ఞానపురి కమిటీ హాల్ లో అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ విద్యానగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు ఏబీవీపీ విజయనగర్ శాఖ నాయకులు తెలిపారు. వివరాల కోసం 7416313118 ప్రణీత్ 78934 51497 దివ్యలత 77940 21454 నితిన్ లను సంప్రదించవచ్చు అన్నారు.



## బస్తీలో ఎలాగైనా ఎలక్షన్ జరిపిస్తాము...

జూబ్లీహిల్స్ జులై 7 (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ టి అంజయ్య నగర్ లోని 21 తేదీ జూలై రోజు ఎలక్షన్ నిర్వహించాలని బస్తీ వాసులు ఏర్పాట్లు చేసుకున్నారు కానీ కొందరు ఎలక్షన్లు జరగకుండా ఆపాలని మాకు కోర్టు నుండి నోటీసులు పంపించిన ప్రత్యాతులు బస్తీలో అభివృద్ధి కొరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని అందేలా చూస్తామని ఎలక్షన్ ఏర్పాటు చేద్దామని అనుకుంటే కావాలని ఆటంకాలు వేస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం వారిచ్చిన నోటీసుల సమాధానం చెప్పి త్వరలో ఎలక్షన్ ఏర్పాటు చేస్తామని మీడియా ద్వారా తెలిపిన టి అంజయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివ అన్నారు. . ఈ కార్యక్రమంలో రాంబాబు అశోక్ నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయ ఉప్పలమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదగిరిగుట్ట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉప్పలమ్మ పండుగ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు,కమిషనర్,తదితరులు బీర్ల ఐలయ్య ని ఘనంగా సన్మానించారు.



# బోరు వాటర్ నుండి మంచినీటి శుద్ధి కేంద్రం ద్వారా కాలనీ వాసులకు ఎంతో ఉపయోగం

### ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ




శేరి లింగంపల్లి, జులై 7(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ కాలనీ పార్క్ లో హెచ్ బీసీఐ మరియు (%ఉష్ట్రవ ంశీఉఖుశ్రీ ాఖుఎ ఖుతీఅబ బఅన్‌వుఎ ఖుం వీబఎఖుఆ%) వారి సహకారంతో బోర్ వాటర్ ను శుద్ధి చేసి కాలనీ అవసరాలకు, పార్క్ లో వాకింగ్ కు వచ్చే వారు వాడుకు నేందుకు వీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ( మంచి నీటి శుద్ధి కేంద్రం) ను కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా మరియు కాలనీ వాసుల తో కలిసి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు వాడు కునేందుకు వీలుగా మరియు పార్క్ కు వచ్చే వారి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ మంచి నీటి శుద్ధి కేంద్రం ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని, గుల్ మోహర్ పార్క్ కాలనీ వాసులు ఎంతో వినూత్నంగా ఆలోచించి అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ ఇతర ఇతర కాలనీ లకు ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. కాలనీ లో పార్క్ ఇతర కాలనీ లకు ఆదర్శంగా నిలిచిందని, పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణంలో నివసిస్తున్నారని, ఎంతో మందికి ప్రేరణ గా నిలిచారని, బోర్ నుండి వచ్చే నీటిని ఆర్ఓ ప్లాంట్ మంచి నీటి శుద్ధి కేంద్రం ద్వారా మంచి నీటిగా శుద్ధి చేసి కాలనీ అవసరాలకు వాడుకోవడం చాలా ఆభినదించదగ్గ విషయమని, శుద్ధి చేసిన బోర్ వాటర్ ను మొక్కలకు, గ్రీనరీ కోసం మరియు ఇతర అవసరా ల కోసం వాడుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నీటి బొట్టు ను ఒడిసి పట్టుకొని చక్కగా సద్వినియోగం చేసుకుని అవసరాలకు నీటి వినియోగించుకునే విషయంలో విజయవంతం అయ్యారని, కాలనీ ప్రెసిడెంట్ కాశిం మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎల్ సంస్థ ప్రతినిధి కాశీ విశ్వనాథం, యుఆర్డీ డైరెక్టర్ విక్రమ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, గుల్ మోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం, జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ రఘు రాము, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ చారి, సభ్యులు పెంటోజి, శేఖర్ రావు, రాణి విక్టోరియా, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, కృష్ణా చారి, చలమారెడ్డి, ఎస్.ఏ అలీఖాన్, షేక్ రాజా, భేరి రాంచందర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



**విఆర్ఓ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.శ్రీహరి ఆధ్వర్యంలో**

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పణ

### గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించండి

వాయిస్ టుడే /షాద్ నగర్/జులై 7: గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం, వీఆర్వోల పట్ల కుట్ర చేసే విధంగా స్వార్థపూరిత నిర్ణయంతో తమ ఉద్యోగాలను చిన్న భిన్నం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం తమపై కరుణ చూపి అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడానికి తీర్మానం పెట్టాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, క్షేత్రస్థాయిలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములను, ప్రజల భూములను కాపాడిన వీఆర్వోలను కుట్ర పురితంగా గత ప్రభుత్వం తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై కరుణ చూపి యధావిధిగా తమ ఉద్యోగాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామ పరిపాలన సవ్యంగా జరగాలంటే వీఆర్వో వ్యవస్థ తప్పకుండా ఉండాలని చెప్పారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలంటే అది విఆర్వో వ్యవస్థ వల్ల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తిరిగి రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. తప్పకుండా ఈ సమస్యను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై ఇప్పటికే పలు సందర్భాల్లో సంబంధిత శాఖ మంత్రి ఇతర అధికారులతో చర్చించారని ప్రభుత్వం కచ్చితంగా వీఆర్వోలకు తగిన నిర్ణయం చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీఆర్వో ఉద్యోగులను అనేకమందిని రాష్ట్రవ్యాప్తంగా ఇతర శాఖలకు కేటాయించి ఇన్నాళ్లు వారు పడ్డ శ్రమను గుర్తించకుండా వారికి సముచిత గౌరవం లభించకుండా చేశారని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రమేష్ మానయ్య శ్రీనివాసులు చెన్నయ్య శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రామచంద్రయ్య, జగన్ షబ్బీర్ నరహరి, ఆంజనేయులు బచ్చయ్య జావేద్ పాల్గొన్నారు.

## అనుమాదస్పదంగా తిరుగుతూ గంజాయితో పట్టుబడిన యువకుడు..!



వాయిస్ టుడే న్యూస్, జులై 07 మేడిపల్లి : రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పీర్జాదిగూడ సాయి నగర్ కాలనీలో ఏరియాలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనం టీవీఎస్ మోటార్ సైకిల్ పై తిరుగుతున్న ఒక వ్యక్తిని పట్టుకుని విచారించగా అతని దగ్గర ఒక బ్యాగ్ లభ్యమయింది., బ్యాగును పరిశీలించి చూడగా అందులో దాదాపు 150 గ్రాముల గంజాయి దొరికింది. వెంటనే అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా అతని పేరు

సారగండ్ల శివ, వయసు : 20 సంవత్సరాలు

R/O: సాయి క్రిష్ణ నగర్ కాలనీ, పిర్జాదిగూడ

N/0:సూర్యాపేట వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని దగ్గర దాదాపుగా 150 గ్రాముల గంజాయి, మరియు టీవీఎస్ మోటార్ సైకిల్ ద్విచక్ర వాహనం స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి అట్టి వ్యక్తిని చట్టప్రకారం రిమాండ్ కు తరలించడం జరిగింది.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మేడిపల్లి గోవింద రెడ్డి, యువతను హెచ్చరిస్తూ సూచనలు చేస్తూ మత్తు పదార్థాలకు, గంజాయికి యువత దూరంగా ఉండాలని ,మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, ఇందుకు కారణమవుతున్న గంజాయి మరియు డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. మత్తు పదార్థాలు, మరియు డ్రగ్స్ లేకుండా చేయాలన్నదే తమ ధ్యేయమన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురి కాకుండా చూడాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు.

# కూకట్‌పల్లి అనంత న్యాయ కళాశాలలో ఘనంగా మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ కాంపిటీషన్

**-పోటీలను ప్రారంభించిన కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, మరియు ప్రిన్సిపాల్ డా. చంద్రమతి**

**ముఖ్య అతిధిగా ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి**

**పోటీలో ప్రథమ విజేతగా అశోకరెడ్డి తిప్పని బృందం**



హైదరాబాద్ : జులై 7(వాయిస్ టుడే) న్యాయం కోసం పోరాడే యువ న్యాయవాదుల సందడితో అనంత న్యాయ కళాశాల మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ మారుమ్రోగింది, కోవిడ్ టీకా కు సంబంధించిన అప్పీల్ కేసు అంశం పై జరిగిన పోటీలో 24 బృందాలుగా పాల్గొన్న కళాశాన్యాయవిద్యార్థులు. రెండు రోజులగా జరిగిన ఈ కార్యక్రమంలో చివరి రోజు ముఖ్య అతిధిగా ఉస్మానియా యూనివర్శటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి మరియు అనంత లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రొఫెసర్ డాక్టర్ జి.బి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు న్యాయ విద్యార్థులకు మంచి అవకాశమనిన్నారు. అంతే కాకుండా నూతన చట్టాలు బిఎన్ ఎస్, బిఎన్ ఎస్ ఎస్, బిఎస్ఏ ల ఆవిర్భావం, ఆవశ్యకతపై లోతైన అవగాహనను కల్పించారు. నూతన చట్టాలపై ప్రజలలో అవగాహన పెంచడం ఎంతో అవసరమని చెప్పారు. అశోక్ రెడ్డి తిప్పని బృందం (ఇందిరా మరియు రెయాశ) అత్యుత్తమ ప్రతిభను చాటి, ప్రథమ విజేతగా మరియు ఉత్తమ మెమోరియల్ గా కూడా అశోక్ రెడ్డి లా ఆఫ్ మెమొరండమ్ ఎంపిక కాబడింది కాగా ఎన్. సాయితరుణ్ నేతృత్వంలోని టీం రవికుమార్, జ్ఞానేశ్వరి, రన్నర్ గా మరియు వందనను ఉత్తమ మ్యూటర్ గా, ఉత్తమ రీసెర్చర్ గా ఎం. నవ్యకాంత్ లను న్యాయనిర్ణేతలు ప్రకటించారు గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమతి మాట్లాడుతూ ఈ పోటీ న్యాయ విద్యార్థులలో న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచడమే కాకుండా, వారిలో మౌఖిక నైపుణ్యాలు, విశ్లేషణాత్మక సామర్థ్యాలను, మనోధైర్యంను పెంపొందించడానికి ఒక వేదికగా నిలిచిందని, ఈ పోటీ వారిలో మనోధైర్యాన్ని కూడా పెంపొందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు, అశోక్ రెడ్డి తిప్పని బృందం అత్యుత్తమ ప్రతిభను చాటి, ప్రథమ విజేతగా నిలిచింది. పోటీలో పాల్గొన్న జట్టు లను చెందిన వారిని అభినందించారు.మొత్తంమీద, అనంత న్యాయ కళాశాల మూడవ ఇంట్రా మూట్ కోర్ట్ కాంపిటీషన్ ఘనంగా నిర్వహించబడింది. భవిష్యత్తులో న్యాయ వ్యవస్థకు దిక్సూచిగా నిలిచే యువ న్యాయవాదులకు ఈ పోటీ ఒక స్ఫూర్తినిచ్చింది.పోటీలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్స్ లను అందజేశారు. అశోక్ రెడ్డి బృందంకు ప్రంశంశల వర్షం కురిపించారు. న్యాయ చట్టాలపై అవగాహన, ప్రతివాదలతో వారు కనబరచిన మెలకువలతీరు, న్యాయ పరమైన చిక్కులను చేదించే విధానం, న్యాయమూర్తులను ఒప్పించిన విధానం, క్రమశిక్షణగా ప్రతివాదులను వాదనలతో ఇరుకున పెట్టే తదితర అంశాలపై అత్యుత్తమ ప్రతిభను చాటి ప్రథమ విజేతగా మరియు ఉత్తమ మెమోరియల్ అవార్డును దక్కించుకోవటం విశేషమని అశోక్ రెడ్డి బృందం పై కళాశాల అధ్యాపక బృందం మరియు కళాశాల విద్యార్థులు ప్రంశంసల వర్షం కురిపించారు.

# మున్సిపల్ వాహనాలకు నిబంధనలు పట్టవా...!

### భీమా లేని వాహనాలు

### పట్టించుకోని సంబంధిత అధికారులు



కోదాడ , జులై 7(వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ మున్సిపల్ కార్యాలయము లో వాహనాలను నిబంధనల కు విరుద్ధంగా, ఇష్టానుసారంగ అధికారులు రోడ్ల పై తిప్పుతున్నారు.కోదాడ మున్సిపాలిటీ లో 29 వాహనాలు ఉన్నాయి వాటిలో కొన్ని చెత్త డంపింగ్ కోసం వాడుతుండగా మరికొన్ని వాటర్ ట్యాంకర్లు. వాటిలో కొన్ని వాహనాలు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా రోడ్ల పై దర్జాగా చక్కర్లు కొడుతున్నాయి.మున్సిపల్ వాహనాలలో నాలుగు వాటర్ ట్యాంకర్ లు, నాలుగు ఆటోల కు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా రోడ్ల పై దర్జాగా అధికారులు తిప్పుతున్నారు.ఈ తంతును అంతా కోదాడ పట్టణంలో ప్రజలు ప్రతినిత్యం చూస్తున్నారు. సామాన్యులకు ఒక నిబంధన, మున్సిపల్ కు మరో నిబంధన ఉంటుందా అని ముక్కున వేలేసుకుంటున్నారు.కోదాడ మున్సిపల్ కార్యాలయానికి నిబంధనలు పట్టవా అంటూ జనం చర్చించుకుంటున్నారు. సాధారణంగా ఏ వాహనం అయినా రోడ్డెక్కాలంటే కొనుగోలు జరిపిన తర్వాత తప్పనిసరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.రిజిస్ట్రేషన్ లేకుండా ఆర్టీఏ,పోలీస్ అధికారుల కంటపడితే జరిమానాలు, కేసులు నమోదు చేయడం అందరికీ తెలిసిందే.రిజిస్టేషన్ లేని మున్సిపాలిటీకి చెందిన వాహనాలు చక్కర్లు కొడుతున్నా, మున్సిపల్ కార్యాలయానికి ఆ నిబంధనలు పట్టవా అన్నట్లు సంబంధిత అధికారుల తీరును చూస్తే అర్థమవుతుంది. వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే చుక్కలు చూపించే అధికారులు చెత్త సేకరణకు వినియోగించే మున్సిపల్ వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండానే రోడ్లపై తిరుగుతున్న పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి .అలాగే నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెలనెలా డిజిల్,మరమ్మతులు బిల్లులు పెట్టుకొని మునిసిపల్ అధికారులు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.వాహనాలకు రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్,ఫిట్ నెస్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు అనే విషయం పై మున్సిపల్ పాలకవర్గ అధికార సభ్యులు మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉంది.కానీ అనునిత్యం మున్సిపల్




కార్యాలయంలో ప్రజల అవసరం కోసం వాహనాల ద్వారా విధులు నిర్వహించే సందర్భంలో, అనుకోని సందర్భంలో ప్రమాదాలు సంభవించి పారిశుద్ధ కార్మికులకు ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారు అనే విషయం పై అధికారులు సమాధానం చెప్పాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎన్ని వాహనాలు ఉన్నాయి వాటి స్థితిగతుల్ని తెలుసుకొని వాటికి వెంటనే రిజిస్ట్రేషన్ చేయించి నెంబర్ ప్లేట్లు వేయించాలని కోరుతున్నారు.

**షేక్ జిలాని - ఎం వి ఐ**

కోదాడ రవాణా శాఖ అధికారిగా నేను రెండు నెలలు అయినది. ఈ విషయమై మున్సిపాలిటీ వారితో చర్చించి చర్యలు తీసుకొంటానని కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని తెలిపారు.

## దళిత ఎస్ ఐ ఆత్మహత్య సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి...



సూర్యాపేట ,జూలై 7(వాయిస్ టుడే ప్రతినిధి ) చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు.ఆదివారం ఎం.వి.ఎన్ భవన్ లో జరిగిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. సీఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ సంఘటన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలన్నారు.పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష,వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలోనే కుల వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు.ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రెస్మీట్ లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లానాయకులు సైదులు, సుధాకర్,నాగమణీ,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై మృతదేహంతో రాస్తారోకో

### ఎస్సై మృతికి ప్రభుత్వం బేషరతుగా బాధ్యత వహించాలి

### మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే

### జాతీయ రహదారిపై భారీగా నిలిచిపోయిన వాహనాలు

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: సహుద్యోగుల వేధింపులు తాళలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూసిన ఖమ్మం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన స్వగ్రామం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్సై శ్రీను మృతదేహంతో దళిత సంఘాలు, ఎస్సై కుటుంబ సభ్యులు, బంధువులు, యువత రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై మృతికి ప్రభుత్వం బేషరతుగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాస్తారో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సై మృతికి ప్రభుత్వం బేషరతుగా బాధ్యత వహించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఎస్సై భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు రాజీవ్ గృహం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాస్తారోకో చేస్తున్న ప్రదేశానికి నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ చేరుకొని న్యాయం చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుంచి హామీ వచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదని రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పెద్ది స్వప్న మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, బానోతు సారంగపాణి దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, రజాతన పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### టీ. బి జాయింట్ డైరెక్టర్ రాజేశం

**(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 7)**

వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీ.బి జాయింట్ డైరెక్టర్ రాజేశంఅన్నారు.ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల తో టి.బి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను, ఎంపీడీవోలను, పంచాయతీ సెక్రెటరీ లను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూవానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని




సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి కాలువను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని అన్నారు. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.

డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని,విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా విద్యార్థులకు నెల కు ఒకసారి వైద్య పరీక్షలు చేయు విధంగా వైద్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిందిగా టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డి టి సి ఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి సుకృత జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## పదవీకి మాత్రమే విరమణ, ప్రజాసేవకి కాదు

### ప్రజాసేవలో ముందుండాలి

### బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్

వాయిస్ టుడే /షాద్ నగర్ /జులై 7: జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఎల్కగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి గారు ఏర్పాటుచేసిన ప్రజాప్రతినిధుల పదవీ విరమణ సన్మాన సభలో బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్ గారు ముఖ్య అతిధిగా పాల్గొని మాజీ ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవికి మాత్రమే విరమణ అని ప్రజాసేవకు కాదని అన్నారు, అలాగే అన్ని గ్రామాల్లో తమవంతుగ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, ప్రజలకు అందుబాటులో ఎప్పుడు ఉంటు నిరంతరం ప్రజ సమస్యలు తీరుస్తు పార్టీ అభివృద్ధి కోసం సహాయ సహకారాన్ని అందించాలని కోరారు. మండల మాజీ జడ్పీటీసీ బంగారు స్వరూప రాములు, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, రాములు, మాజీ కో అప్షన్ సభ్యులు నర్సింగరావు తదితరులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హఫీజ్, నాయకులు వెంకటేష్, జబ్బార్, రాంరెడ్డి, యాదయ్య, మానయ్య, రామచంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## క్రీస్తు బోధనలు ఆచరణీయం

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

### ఫాతిమాపూర్ చర్చిని సందర్శించిన ఎమ్మెల్సీ

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సన్మానించిన చర్చి పెద్దలు

షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 7: క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని ఫాతిమాపూర్ చర్చిలో ఫాదర్ సైమన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తన గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ అశోక్,మాజీ సర్పంచులు సత్తయ్య, రమేష్,అశోక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కళ్యాణ్ నరసింహారెడ్డి,దామోదర్ రెడ్డి,బ్యాగరి రాజు,దేశాల భీమయ్య,సిటికేబుల్ వెంకటేష్,బాలయ్య,మాజీ వార్డ్ సభ్యుడు అల్విన్ రెడ్డి,సైమన్ రెడ్డి,దిలీప్ రెడ్డి,లౌర్ధ్ రెడ్డి,మర్రెడ్డి,సుధాకర్ రెడ్డి,యాగారెడ్డి,బాల్ శివ రెడ్డి, సంసన్ రెడ్డి,ఆరోగ్ర రెడ్డి,కె.లౌర్ధ్ రెడ్డి,జోసఫ్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.



**ఎమ్మార్పీయస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా ఆధ్వర్యంలో**

## ఘనంగా 30వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 7: షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవన్ని పురష్కరించుకుని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మందకృష్ణమాదిగ ఆలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడన్నారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా రవికుమార్ ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆనంద్ బాలరాజు మహేందర్ నాగభూషన్ సురేష్ జంగయ్య లక్ష్మయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.